## 27. (78)

“దేవునియందు భయభక్తులుగలవారలారా, మీరందరు వచ్చి ఆలకించుడి, ఆయన నా కొరకు చేసిన కార్యములను వినిపించెదను” కీర్తనలు 66:16

1. నా ప్రియయేసు నీవే నా శ్రేయంపు రాజవు
దయచే ప్రాయశ్చిత్తమైతివి నాదు రోజవు

2. సాతానుకు నే దాసుడనై నాశ మొందగా
నాతాను ద్వార తెలిపితివి నాదు ప్రియుడా

3. వ్యాధిగ్రస్తుండనై హృదయక్షీణ మొందితిన్
బాధలనొంది తప్పియుంటి నాదు ప్రియుడా

4. తప్పిన రూక, పిల్లవాడు, గొఱ్ఱెవలెనే
తప్పిన నన్ను వెదికి రక్షించితివి ప్రియుడా

5. తల్లిదండ్రులు విడిచినను నీవు విడువవు
చల్లగ ప్రక్క జేర్చి బ్రోతువీవు ప్రియుడా

6. నా వాడవైతివి నేను నీదు వాడను
నా యాపదయందున్న ప్రభువు నాదు ప్రియుడా

7. ప్రభావముతో సాక్ష్యమీయ రాజ్యమేలుచు
ఆ భాగ్యమును చూడనిమ్ము నాదు ప్రియుడా

8. రక్షించితివి హల్లెలూయ పాడునట్లుగ
ఈ క్షితిలో నెల్లరకు చాట నాదు ప్రియుడా